కంపనాలు సృష్టించే విలయాలు.. భూకంపాలు

రక్షణ చర్యలు

- ప్రమాద చర్యలు జరగకుండా తీసుకునే చర్యలను భద్రతా చర్యలు అంటారు.
- ఇవి రోజూ ప్రతిచోటా అవసరం
- ప్రయాణాలకు సిద్ధమైనప్పుడు తీసుకోవాల్సిన కొన్ని చర్యలు – ఆహార పదార్థాలు సిద్ధం చేసుకోవడం, మంచినీళ్ల బాటిళ్లు వెంట తీసుకెళ్లడం ఇంటికి తాళం వేసేముందు కిటికీలు మూయడం, విద్యుత్ పరికరాలు, గ్యాస్ సిలిండర్ ఆపడం.
- ఇంటిలో, ప్రయాణంలో, జాతరలో, కర్మాగారాల్లో, సినిమా హాళ్లలో, కార్యాలయాల్లో ప్రతిచోటా భద్రతా చర్యలు తీసుకోవాలి

ఇంటిలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు

1. పిల్లలకు ప్రమాదకర వస్తువులు అందుబాటులో ఉంచకూడదు.
2. కత్తులు, కత్తిపీటలు, స్క్రూ డ్రైవర్లు, మేకులు, పిన్నులు, గుండు సూదులు మొదలైనవి పిల్లలకు అందకుండా జాగ్రత్తగా ఉంచాలి
3. విద్యుత్, గ్యాస్ సిలిండర్ల వల్ల ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి

ద్విచక్రవాహనంపై ప్రయాణించేటప్పుడు చేయవల్సినవి

1. హెల్మెట్ ధరించాలి
2. ఎర్ర లైట్ వెలిగినప్పుడు ఆగాలి
3. పచ్చ లైట్ వెలిగినప్పుడు ముందుకు వెళ్లాలి
4. పార్కింగ్ స్థలంలోనే వాహనాన్ని నిలపాలి

అగ్నిప్రమాదాలు

- అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక యంత్రాలు ప్రమాదాన్ని అదుపులోకి తీసుకొస్తాయి
- అగ్ని ప్రమాద సమయంలో లిఫ్ట్ వాడకూడదు
- మానవ నిర్లక్ష్యం వల్ల లేదా అవగాహన లోపం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగి పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయి
- ప్రతి సంవత్సరం అగ్ని ప్రమాదాలు కారణంగా సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు
- వేడిమి, ఇంధనం, ప్రాణవాయువు ఈ మూడు కలిసినప్పుడు అగ్ని ప్రమాదం జరుగుతుంది
- ఈ మూడింటిలో ఏదో ఒకటి అందకుండా చేయడం ద్వారా నిప్పు ఆపవచ్చు
- తమిళనాడులోని కుంభకోణంలోని ఒక పాఠశాలలో 2004లో జరిగిన అగ్నిప్రమాదంలో 93 మంది బాలురు మరణించారు

అగ్ని ప్రమాద సమయంలో చేయాల్సినవి

- నిప్పు లేదా పొగ చూసినప్పుడు అలారం మోగించండి
- 101కు ఫోన్ చేయడం. వివరంగా చిరునామా చెప్పి అగ్నిమాపక దళాన్ని పంపించమని చెప్పండి
- తలుపు మూసి ఉంటే మంటలు వేగంగా వ్యాప్తి చెందకుండా అడ్డుకుంటాయి. భవనాన్ని ఖాళీ చేస్తున్నప్పుడు అందరికంటే వెనకనున్న వాళ్లు తలుపు వేస్తూ రావాలి
- విద్యుత్ స్విచ్‌లను తీసేసీ ఉంచాలి. మెయిన్ స్విచ్ ఆపేయడం ఉత్తమం
- పెట్రోల్, డీజిల్ బంకులు, గడ్డి మైదానాలు, అడవుల్లో ఆర్పని సిగరెట్లు, అగ్గిపుల్లలు వేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరుగుతాయి.
- సినిమా హాళ్లు, బహుళ అంతస్థుల్లో అగ్ని ప్రమాదాలు నివారించే యంత్రాలు అమర్చుతారు

జాతరల్లో చేపట్టాల్సిన భద్రతా చర్యలు

- సురక్షిత మంచినీరు
- పార్కింగ్ స్థలం
- శుభ్రమైన ఆహార పదార్థాలు
- ఆరోగ్య శిబిరం
- టాయిలెట్స్
- పోలీస్ సహాయ కేంద్ర
- బారికేడ్స్ నిర్మాణం
- తొక్కిసలాట లేకుండా ఏర్పాట్లు చేయడం
- నీటి మడుగు వద్ద మునగకుండా ఏర్పాటు, భద్రతకు సంబంధించి ప్రకటనలు చేయడం

నీటి ప్రమాదాలు

- సముద్రాలు, బీచ్‌ల్లో స్నానాలు చేయడానికి వెళ్లి చాలామంది మరణిస్తుంటారు
- ఈత రాకుండా నీటిలో దిగడానికి ప్రయత్నించి మునిగిపోయి మరణిస్తారు
- ఈత రాకుండా నీటిలోకి దిగరాదు. సముద్రాలు, వాగులు, నదుల లోతు తెలుసుకొని నీటిలో దిగాలి
- కొన్ని చోట్ల నదులు, కాలువలు, పడవల ద్వారా దాటుతుంటారు. వీరు ఈత నేర్చుకొని ఉంటే ప్రమాదాలు జరిగినప్పుడు బయట పడవచ్చు



భూకంపాలు

- భూమి తీవ్రంగా కంపించడాన్ని, కుదుపులకు లోను కావడాన్ని భూకంపం అంటారు.
- భూకంపాలను రిక్టర్ స్కేల్‌పై 6, 7 పాయింట్లను తీవ్ర స్థాయి నష్టంగా పరిగణిస్తారు
- మహారాష్ట్రలోని లాథూర్ జిల్లాలో 1993లో, గుజరాత్ కచ్‌లోని భుజ్‌లో 2001లో తీవ్ర భూకంపాలు సంభవించాయి

భూకంపం వచ్చినప్పుడు చేయవలసిన పనులు

- టేబుల్ లేదా మంచాల కింద తలపై చేతులు పెట్టుకొని నేలకు తల ఆనించి కూర్చోవాలి
- బహుళ అంతస్థుల భవనాల్లో ఉండేవారు లిఫ్టులు వాడరాదు
- భవనాలు, బ్రిడ్జిలు భారీ చెట్టు వంటి వాటికి దూరంగా ఉండాలి
- విద్యుత్ సరఫరా నిలుపుదల చేయాలి
- అద్దాలు, కిటికీలు, తలుపులు వంటి పగిలే వస్తువులకు దూరంగా ఉండాలి

వరదలు

- భారీ వర్షాల వల్ల వరదలు సంభవిస్తాయి
- 1977లో దివిసీమ ఉప్పెన, 2009లో కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తీవ్ర వరదలు వచ్చాయి
- గంగా, దాని ఉపనదుల జన్మస్థానమైన హిమాలయాల్లో అడవులను ఇటీవల అధికంగా నరికివేయడంతో తరచుగా వరదలు సంభవిస్తున్నాయి
- అడవులు నరకడం వల్ల వరదలు రావడం, భూమి పైపొరలు కొట్టుకుపోవడం, భూమిలో ఇంకే నీటి పరిమాణం తగ్గడం మొదలైన పరిణామాలు ఏర్పడతాయి
- జూన్–డిసెంబర్ మధ్య తెలుగు రాష్ట్రంలో వినాశకరమైన తుఫాన్‌లు ఏర్పడతాయి
- తూర్పు కోస్తాలో భయంకర తుఫాన్ 1977 నవంబర్‌లో సంభవించింది
- ఈ తుఫాన్ 6 మీటర్ల ఎత్తున్న సముద్రపు అలలు ఆంధ్ర, కోస్తా తీరంలోని కనీసం 100 గ్రామాలను నాశనం చేసి 9941 మంది ప్రాణాలను బలిగొంది

వరదల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు

- వరదల సమయాల్లో డయేరియా ప్రబలినప్పుడు టీ, గంజి, లేతకొబ్బరి నీళ్లు తీసుకోవాలి
- వరదలప్పుడు నీటిని శుద్ధి చేయడానికి హాలోజిన్ బిళ్లలు ఉపయోగించాలి
- రేడియో, టీవీలో ప్రభుత్వం ఇచ్చే వరద హెచ్చరికలను తెలుసుకోవాలి
- విద్యుత్ సరఫరా నిలుపుదల చేయాలి
- ప్రభుత్వ శిబిరాలకు తరలి వెళ్లాలి
- వరదల్లో నడవవలసి వస్తే పొడవాటి కర్ర సహాయంతో దారి చూసుకుంటూ నడవాలి
- ఇంటిలో సామాన్లను ఎత్తయిన అటకలపై పెట్టాలి
- సురక్షిత శిబిరాలకు తరలి వెళ్లాలి
- క్లోరినేషన్ వేసిన నీటినే వాడాలి. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

గ్రూప్-డీ, టెట్ ప్రత్యేకం

సోషల్ కంటెంట్

ప్రథమ చికిత్స

- వైద్యుని వద్దకు వెళ్లేలోపే రోగికి చేసే చికిత్సను ప్రథమ చికిత్స అంటారు. రోగికి తక్షణ ధైర్యం అందించడం ప్రథమ చికిత్సలో భాగం
- ప్రతి పాఠశాలలో ప్రథమ చికిత్స పెట్టె ఉండాలి. ఇవి బస్సుల్లో కూడా ఉండాలి

ప్రథమ చికిత్స చేసేటప్పుడు పాటించాల్సిన నియమాలు

1. చేతుల్ని శుభ్రంగా కడుక్కోవాలి, వీలైతే గ్లోవ్స్ ధరించాలి
2. డెటాల్ వంటి యాంటీ సెప్టిక్ లోషన్‌ను వాడకూడదు. కొన్ని చుక్కలు నీళ్లలో కలిపి దూదితో గాయాలు శుభ్రం చేయాలి
3. కమిలిన గాయాలపై పాలిథీన్ కవర్‌లో చుట్టిన ఐస్‌తో కాపడం పెట్టాలి

- ప్రమాదం జరిగిన మొదటి గంటను గోల్డెన్ హవర్ అంటారు. మొదటి గంటలో సరైన చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు

ప్రథమ చికిత్సకు సంబంధించి మూడు ప్రాణరక్షణ సూచనలు పాటించాలి

1 – రోగిని వెల్లకిలా పడుకోబెట్టి, బట్టలు వదులు చేసి గాలి పీల్చుకొనేందుకు అడ్డంకులను తొలగించాలి. పరిస్థితిని అనుసరించి తలను పక్కకు వంచాలి

2 – ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులుంటే విషం, యాసిడ్, వాంతుల సందర్భాల్లో మినహా మిగిలిన సందర్భాల్లో కృత్రిమ శ్వాస అందించాలి

3– గుండె కొట్టుకోవడాన్ని పరిశీలించి స్పందన లేకపోతే ఎదురు రొమ్ముపై అరచేతులు ఒకదానిపై ఒకటి ఉంచి నొక్కాలి

108 అత్యవసర సహాయం

- అగ్ని ప్రమాదం, రోడ్డు ప్రమాదం, ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు 108 నంబరుకు ఫోన్ చేయాలి. ఇది ఉచితంగా లభించే సేవ
- 108 సేవలతో ఉచితంగా అంబులెన్స్ ప్రథమ చికిత్స సహాయం పొందవచ్చు
- 108 అత్యవసర సర్వీస్‌వారు అవసరమైతే ఫైర్ ఇంజిన్, అంబులెన్స్, పోలీసు వారికి సమాచారం అందిస్తారు.

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో...

విద్య, ఉద్యోగ సమాచారం

బెల్‌లో..

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 14
- **పోస్టులు:** సీనియర్ ఇంజినీర్
- **విభాగాలు:** కంప్యూటర్ సైన్స్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 10
- **వెబ్‌సైట్:** www.bel-india.in

ఐసీఏఆర్-ఎన్ఎంఆర్ఐలో..

హైదరాబాద్ చెంగిచర్లలోని ఐసీఏఆర్- నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఎంఆర్ఐ)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్, రీసెర్చ్ అసోసియేట్, బిజినెస్ మేనేజర్
- **ఎంపిక :** ఇంటర్వ్యూ ద్వారా
- **చివరితేదీ:** జూన్ 3
- **వెబ్‌సైట్:** https://nmri.res.in

ఉచిత శిక్షణ

భూదాన్ పోచంపల్లిలోని స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది ఉచిత కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** డీటీపీ, అకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ), కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్, ఆటోమొబైల్ (2 వీలర్ సర్వీసింగ్)
- **కాలవ్యవధి:** మూడున్నర నెలలు
- **అర్హతలు:** ఇంటర్, బీకాం, పదోతరగతి
- **అడ్మిషన్ తేదీ:** మే 29
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **పూరి వివరాలకు:** 9133908000, 91339081111 నంబర్లలో సంప్రదించవచ్చు

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్ డీ, టెట్ ప్రత్యేకం: సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

మీకు తెలుసా?

కాంతి

- కాంతి ఒక శక్తి స్వరూపం
- స్వయం ప్రకాశికాల నుంచి వెలువడి, దృష్టి జ్ఞానాన్ని కలుగజేసే శక్తి స్వరూపం
- అధ్యాయాన్ని ఆప్టిక్స్ అంటారు
- డాక్టర్‌ను ఆప్తమాలజిస్ట్ అంటారు
- కళ్లజోడు దుకాణాన్ని ఆప్టికల్స్ అంటారు
- కాంతి విద్యుదయస్కాంత తరంగాలకు చెంది ఉంటుంది
- ఏ తరంగాలైతే శూన్యం, యానకం లోనూ ప్రయాణం చేస్తాయో వాటిని విద్యుదయస్కాంత తరంగాలు అంటారు
- శూన్యంలో కాంతి వేగం (c) = 3x108 m/sec = 3x1010cm/sec = 3x105 km/sec
- శూన్యంలో కాంతి వేగం = సెకనుకు 3,00,000 కి.మీ
- కాంతి తిర్యక్ తరంగాల రూపంలో ప్రయాణం చేస్తుంది

కాంతి జనకాలు రెండు రకాలు

1. స్వయం ప్రకాశికాలు

- ఇవి రెండు రకాలు
- సహజ స్వయం ప్రకాశికాలు.

ఉదా : నక్షత్రాలు, సూర్యుడు, మిణుగురు పురుగు (ల్యూసీఫెరాల్)

- కృత్రిమ స్వయం ప్రకాశికాలు

ఉదా: వెలుగుతున్న బల్బ్, కొవ్వొత్తి, మంట, టార్చ్‌లైట్

2. అస్వయం ప్రకాశికాలు

ఉదా: గ్రహాలు, భూమి, ఉపగ్రహాలు, చంద్రుడు

సూర్యుడు

- ఇది అతిపెద్ద సహజ శక్తి వనరు
- వ్యాసం – 1.39 మిలియన్ కి.మీ
- భూమికి, సూర్యునికి మధ్య దూరం – 150 మిలియన్ కి.మీ
- సూర్యునిలో ఎక్కువగా ఉండే మూలకాలు – హైడ్రోజన్, హీలియం
- తక్కువగా ఉండే మూలకాలు – O, C, Ne, Fe
- సూర్యునిలో జరిగే కేంద్రక చర్యలు – కేంద్రక సంలీనం
- సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే సమయం – 8 ని.లు
- చంద్రుని కాంతి భూమిని చేరడానికి పట్టే సమయం – 1.2 సెకన్లు

1976లో ARCNETను ఎవరు రూపొందించారు?

గ్రూప్-డీ, టెట్ ప్రత్యేకం

సైన్స్ అండ్ టెక్నాలజీ

(కంప్యూటర్‌లు, ఐ.సీ.టీ)

1. కింది వాటిలో Output పరికరం కానిది?
   ఎ) Monitor
   బి) Printer
   సి) Magnetic Character Ink Recognition
   డి) Projector
2. కింది వాటిలో Input పరికరం కానిది?
   ఎ) Scanner
   బి) Smart Card Reader
   సి) Optical Character Reader
   డి) Visual Display Unit
3. కింది వాటిలో సూక్ష్మ కంప్యూటర్ కానిది?
   ఎ) Palmtop
   బి) Tablet Computer
   సి) Laptop
   డి) IBM 370
4. కింది వాటిలో వాణిజ్య రంగానికి వెన్నెముకగా పేర్కొనే కంప్యూటర్?
   ఎ) Micro Computers
   బి) Mini Computers
   సి) Mainframe Computers
   డి) Super Computers
5. సూపర్ కంప్యూటర్ దేని ఆధారంగా పనిచేస్తాయి?
   ఎ) Linear Computing
   బి) Artificial Intelligence
   సి) Parallel Computing
   డి) Sequential Computing
6. ప్రపంచ మొదటి సూపర్ కంప్యూటర్‌ను Seymour Cray రూపొందించిన సంవత్సరం?
   ఎ) 1974 బి) 1976
   సి) 1978 డి) 1980
7. ఏ భాషలోని సూచనల సమాహారాన్ని కంప్యూటర్‌లోని కేంద్రీయ ప్రాసెసింగ్ వ్యవస్థ (CPU) నేరుగా అమలుపరుస్తుంది?
   ఎ) High Level Programming Language
   బి) Assembly Language
   సి) Machine Language
   డి) ఎ, బి
8. కింది ఏ ప్రక్రియ ద్వారా కంప్యూటర్‌కు అందించిన Assembly Language, Machine Codeగా పరివర్తనం చెందుతుంది?
   ఎ) Execution
   బి) Translation
   సి) Encryption
   డి) Assembly
9. భారత్‌లోని మొదటి కంప్యూటర్?
   ఎ) సిద్ధార్థ బి) భాస్కర
   సి) పరం డి) ఏక
10. పీడనం, ఉష్ణోగ్రత వంటి భౌతికరాశులతో ప్రాసెస్ చేయగల కంప్యూటర్?
   ఎ) Digital Computer
   బి) Mini Computer
   సి) Analog Computer
   డి) Super Computer
11. కంప్యూటర్ ఆధారిత డిజైన్ (CAD) వంటి ప్రత్యేక అవసరాలకు ఉపయోగపడే కంప్యూటర్?
   ఎ) Micro Computer
   బి) Mini Computer
   సి) Mainframe Computer
   డి) Super Computer
12. కింది వాటిలో ARPANET కంటే ముందు వచ్చిన నెట్‌వర్క్?
   ఎ) Intergalatic Computer Network
   బి) Wide Area Network
   సి) Personal Area Network
   డి) Virtual Private Network
17. 450 టెరాఫ్లాప్స్ సామర్థ్యం గల భారత్ సూపర్ కంప్యూటర్ SAGA ను రూపొందించింది?
   ఎ) Center for Development of Advanced Computing
   బి) Computational Research Labopratories and Hewlett Packard
   సి) TATA Sons
   డి) Indian Space Research Organization
18. 49వ టాప్-500 సూపర్ కంప్యూటర్‌ల జాబితాలో 4వ స్థానం పొందిన Lawrence Livermore National Laboratoryలో 17.17 పెటా ఫ్లాప్స్ సామర్థ్యంతో ఏర్పాటైన సూపర్ కంప్యూటర్?
   ఎ) Sequoia బి) Titan
   సి) Cori డి) Oak Fores
19. 49వ టాప్-500 సూపర్ కంప్యూటర్‌ల జాబితాలో చైనా స్థానం?
   ఎ) 171 బి) 168
   సి) 165 డి) 170
20. 2016 నవంబర్ నాటికి టాప్-500 సూపర్ కంప్యూటర్‌ల జాబితాలో అత్యధిక వాటా కలిగిన దేశాలు?
   ఎ) అమెరికా, ఫ్రాన్స్
   బి) అమెరికా, చైనా
   సి) అమెరికా, భారత్
   డి) అమెరికా, జపాన్
21. జతపరచండి.
   ఎ. SunwayTaihulight 1. అమెరికా
   బి. Titan 2. చైనా
   సి. K Computer 3. స్విట్జర్లాండ్
   డి. పిజ్ డియాంట్ 4. జపాన్
   ఎ) ఎ-2, బి-1, సి-4, డి-3
   బి) ఎ-2, బి-3, సి-4, డి-1
   సి) ఎ-2, బి-1, సి-3, డి-4
   డి) ఎ-2, బి-3, సి-1, డి-4
22. జతపరచండి.
   ఎ. ఏక (EKA) 1. ISRO
   బి. సాగా (SAGA) 2. TATA sons
   సి. పరం 3. BARC
   డి. అనుపమ్ 4. C-DAC, pune
   ఎ) ఎ-3, బి-1, సి-4, డి-2
   బి) ఎ-2, బి-1, సి-4, డి-3
   సి) ఎ-1, బి-3, సి-4, డి-2
   డి) ఎ-1, బి-2, సి-4, డి-3
23. జతపరచండి.
   ఎ. విక్రం 100 1. C-DAC
   బి. సూపర్‌నోవా 2. ఫిజికల్ రీసెర్చ్ ల్యాబ్
   సి. ఆదిత్యా 3. విప్రో
   డి. ఇషాన్ 4. Indian Institute of Tropical Meteorology
   ఎ) ఎ-1, బి-3, సి-2, డి-4
   బి) ఎ-2, బి-3, సి-4, డి-1
   సి) ఎ-1, బి-3, సి-4, డి-2
   డి) ఎ-2, బి-3, సి-1, డి-4
25. జతపరచండి.
   ఎ. ఫేస్‌బుక్ 1. భారతీ మిట్టల్
   బి. ట్విట్టర్ 2. మార్క్ జుకర్‌బర్గ్
   సి. వాట్సప్ 3. Jack Dorsey, Noahglass, Evan
   డి. హైక్ 4. Jan Koum, Brain Acton
   ఎ) ఎ-2, బి-1, సి-4, డి-3
   బి) ఎ-1, బి-2, సి-3, డి-4
   సి) ఎ-2, బి-4, సి-1, డి-3
   డి) ఎ-2, బి-4, సి-3, డి-1
26. కంప్యూటర్‌ల తరంలో వచ్చిన సాంకేతిక మార్పుల ఆధారంగా జతపరచండి.
   ఎ. మొదటి తరం 1. ట్రాన్సిస్టర్లు
   బి. రెండో తరం 2. సమీకృత వలయాలు
   సి. మూడో తరం 3. మైక్రో ప్రాసెసర్లు
   డి. నాలుగో తరం 4. శూన్య నాళికలు
   ఎ) ఎ-4, బి-1, సి-2, డి-3
   బి) ఎ-4, బి-3, సి-2, డి-1
   సి) ఎ-4, బి-1, సి-3, డి-2
   డి) ఎ-4, బి-3, సి-1, డి-2
27. కింది ఆవిష్కర్తల ఆధాంగా జతపరచండి.
   ఎ. world wide web 1. Thomas Marill, Lawrence G
   బి. Ethernet 2. JCR Lick Lider
   సి. Wide Area Network 3. Robert Metcalfe
   డి. Intergalactic Computer Network 4. Tim Bernera Lee
   ఎ) ఎ-4, బి-2, సి-1, డి-3
   బి) ఎ-4, బి-2, సి-3, డి-1
   సి) ఎ-4, బి-3, సి-1, డి-2
   డి) ఎ-4, బి-3, సి-2, డి-1
28. కింది పరం శ్రేణి సూపర్ కంప్యూటర్లను సరైన వాటితో జతపరచండి.
   ఎ. పరం 8000 1. బయో ఇన్ఫర్మాటిక్స్ సంబంధిత సూపర్ కంప్యూటర్
   బి. పరం పద్మ 2. ఒక పెట్టెలో సూపర్ కంప్యూటర్
   సి. పరం శ్రావక్ 3. టాప్ 500 జాబితాలో మొదటి స్థానం పొందిన సూపర్ కంప్యూటర్
   డి. పరం బయోక్రోమ్ 4. మొదటి గిగా స్కేల్ సామర్థ్యం కలిగిన సూపర్ కంప్యూటర్
   ఎ) ఎ-4, బి-1, సి-2, డి-3
   బి) ఎ-4, బి-1, సి-3, డి-2
   సి) ఎ-4, బి-3, సి-1, డి-2
   డి) ఎ-4, బి-3, సి-2, డి-1
29. కింది వాటిలో సరైనది గుర్తించండి.
   1– Herman Hollerith 1896లో టాబ్యులేటింగ్ మెషిన్ అనే కంపెనీని స్థాపించారు
   2– తరవాత దీన్నే International Business Machines (IBM) గా పరిగణిస్తున్నారు.
   ఎ) 1, 2 బి) 1
   సి) 2 డి) పైవేవీ కావు
30. కింది వాటిలో దృశాతంతువు (OFC) దృష్ట్యా సరైనది గుర్తించండి.
   1– దృశాతంతువుల ద్వారా సమాచారాన్ని కాంతి సంకేతాల రూపంలో ప్రసారం చేస్తారు.
   2– దృశాతంతువుల ద్వారా సమాచార ప్రసారంలో పంపిణీ నష్టం తక్కువ, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల జోక్యం తక్కువ.
   ఎ) 1 బి) 2
   సి) 1, 2 డి) పైవేవీ కావు
31. కింది వాటిలో సరైనది గుర్తించండి.
   1– 1976లో జూన్ మర్ఫీ ARCNETను రూపొందించాడు
   2– సమాచార నిల్వ పరికరాలు సమాచారాన్ని టోకెన్‌ల రూపంలో ఒకదానితో ఒకటి పంచుకోవడానికి ఉపయోగించే నెట్‌వర్క్
   ఎ) 1 బి) 2
   సి) 1, 2 డి) పైవేవీ కావు
32. అసెంబ్లీ లాంగ్వేజ్‌కు సంబంధించి సరైనది గుర్తించండి.
   1– ఇది ఒక కంప్యూటర్ ఆర్కిటెక్చర్‌కు మాత్రమే పరిమితమైన Low-Level Language
   2– అసెంబ్లర్ సహాయంతో అసెంబ్లీ లాంగ్వేజ్‌ని మెషీన్ లాంగ్వేజ్‌లోకి మార్చవచ్చు
   ఎ) 1 బి) 2
   సి) 1, 2 డి) పైవేవీ కావు
33. Cray - 1కు సంబంధించి కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.
   1– ప్రపంచంలో మొదటి సూపర్ కంప్యూటర్ Cray-1
   2– దీన్ని 1976లో Seymour Cray కనుగొన్నాడు
   ఎ) 1, 2 బి) 1
   సి) 2 డి) పైవేవీ కావు

జవాబులు

1.సి	2.డి	3.డి	4.సి
5.సి	6.బి	7.సి	8.డి
9.ఎ	10.సి	11.బి	12.డి
13.బి	14.ఎ	15.సి	16.బి
17.డి	18.ఎ	19.ఎ	20.బి
21.ఎ	22.బి	23.బి	24.బి
25.ఎ	26.ఎ	27.సి	28.డి
29.ఎ	30.సి	31.సి	32.సి
33.ఎ			

తెలుగు అకాడమీ సౌజన్యంతో